**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.06-05-2018.**

# <u>విజయవాడ నగరంలోని వివిధ ప్రాంతాలలో ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ పోలీస్ వారి ఆద్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్</u>

విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు జాయింట్ పోలీస్ కమీషనర్ శ్రీ కాంతి రాణా ఐ.పి.ఎస్ గారి పర్యవేక్షణలో విజయవాడ నగరంలోని వివిద కూడళ్ళనందు ట్రాఫిక్ పోలీసు అధికారులు డ్రంక్ అండ్ డ్రైవ్‌ను నిర్వహిస్తున్న విషయం విధితమే. ఈ నేపథ్యంలో ది.05.05.2018న రాత్రి 9.30 నుండి 11.30 గంటల వరకు ట్రాఫిక్ అధికారులు మరియు లా & ఆర్డర్ సిబ్బందితో కలసి సంయుక్తంగా వాహన ప్రత్యేక్ష డ్రంక్ & డ్రైవ్‌ను నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో భాగంగా విజయవాడ నగరంలోని వివిద ప్రాంతాలైన 1) ప్రకాశం బ్యారేజ్, 2) వై.వి రావ్ ఎస్టేట్, 3) కనకదుర్గా వారధి, 4) తుమ్మలపల్లి కళాక్షేత్రం, 5) ఫుడ్ జంక్షన్, 6) బుడమేరు వంతెన జంక్షన్, 7) పడవల రేవు, 8) చౌదరి హోటల్ జంక్షన్, 9) బెంజ్ సర్కిల్, 10) యనమలకుదురు వద్ద ట్రాఫిక్ అధికారులు మరియు లా అండ్ ఆర్డర్ సిబ్బందితో కలసి డ్రంక్ & డ్రైవ్‌ను నిర్వహించడం జరిగింది.

ఈ క్రమంలో మద్యంసేవించి వాహనాలను నడుపుతున్న వాహన చోదకులను ఆపి 122-మోటారు సైకిళ్ళను, 14-ఆటోలను, 6-కార్లను, 3-లారీలు మొత్తం-145 వాహనాలను సీజ్ చేయడం జరిగినది. ఇందులో భాగంగా మద్యం సేవించి వాహనాలను నడుతున్నందున వాహనాలను సీజ్‌చేసి, వాహనాలను నడుపుతున్న వారిపైన మరియు వాహన యజమానిపై మోటారు వాహనాల చట్టప్రకారం చర్య తీసుకోవడం జరుగుతుంది. అదేవిధంగా మళ్ళీ మళ్ళీ మద్యంసేవించి వాహనం నడిపిన వ్యక్తుల యొక్క డ్రైవింగ్ లైసెన్స్‌ను రద్దు చేయు నిమిత్తం ఆర్.టి.ఏ శాఖ అధికారులకు సిఫారస్సు చేయడం జరుగుతుంది. 2018వ సంవత్సరం జనవరి నుండి ఇప్పటి వరకు డ్రంక్ & డ్రైవ్ కేసులను 1802 నమోదు చేయగా, ఇందులో 91 మందికి కోర్టు జైలు శిక్ష విదించడం జరిగింది. మద్యం సేవించి వాహనాలను నడుపుతూ పట్టుబడిని వారి వద్ద నుండి రూ.28,33,000/-ల జరిమానా విధించడం జరిగింది. కావున మద్యం సేవించి వాహనాలను నడపడం వలన తమ భద్రతకే కాకుండా ఇతరుల భద్రతకు హాని కలిగిస్తారు. దాని వలన వారి జీవనోపాధి కోల్పోయిన వారు అవుతారు. దీనిని దృష్టిలో ఉంచుకుని వాహన చోదకులు మద్యం సేవించి వాహనాలను నడుపరాదు.

అదే విధంగా 2018 జనవరి నుండి ఇప్పటి వరకు హెల్మెట్ లేకుండ నడుపుతున్న వారిపై మొత్తం 1,27,770 కేసులు నమోదు చేసి, మోటారు వాహనాల చట్టం క్రింద వారికి చలానాలను విధించడం జరిగింది. అదే విధంగా గత రెండు రోజులుగా నిర్వహించిన వాహనతనిఖీల్లో లైసెన్స్ లేకుండా వాహనాలను నడుతుపున్న వారిపై 476 కేసులు నమోదు చేయడంతో పాటు వారి వాహనాలను సీజ్ చేయడం జరిగింది. **జరుగుతున్న రోడ్డు ప్రమాదాల గణంకాలను పరిశీలిస్తే అధిక శాతం తలకు గాయమై విలువైన ప్రాణాలు కోల్పోతున్నారు. కాబట్టి ప్రతి ఒక్కరు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలి, హెల్మెట్ ధరించుట వలన తమ విలువైన ప్రాణాలను రక్షించుకోవచ్చునని, హెల్మెట్ ధరించని వాహన దారులకు జరిమానా విధించడం జరుగుతుందని తెయజేయడమైనది.**

ఈ కార్యక్రమంలో ఇంఛార్జ్ ట్రాఫిక్ డి.సి.పి శ్రీ టి.రామప్రసాదరావు గారు, ట్రాఫిక్ ఏ.డి.సి.పి. శ్రీ నాగరాజు గారు, ట్రాఫిక్-1 ఏ.సి.పి శ్రీ మురళీకృష్ణ గారు, ట్రాఫిక్-2 ఏ.సి.పి శ్రీ డి.శ్రావణ్ కుమార్ గారు, ట్రాఫిక్-3 ఏ.సి.పి శ్రీ రమేష్ గారు, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు, ఎస్ఐలు, మరియు ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

-- xx --